తూర్పు గోదావరి



వార్త

మంగళవారం 3, ఏప్రిల్ 2018 — 8 పేజీలు


# ఉత్తమస్టూడెంట్ ప్రాజెక్టుకు ఎంపిక

కాకినాడ సిటీ, ఏప్రిల్ 2, ప్రభాతవార్త

సృజనాత్మక పెంపొందించేందుకు టీసీఎస్ పలు కళాశాలలతో ఒప్పందం కుదుర్చుకుంది. ఈ నేపథ్యంలో 2016–17 జేఎన్‌టీయూకే యూసీఈకె సీఎస్‌ఈ విద్యార్థులు చేపట్టిన అనాల్సిస్ ఆఫ్ లాగ్‌డేటా యూజింగ్ స్పార్క్ స్ట్రీమింగ్ ఇన్ స్కాలా అంశం ఉత్తమ ప్రాజెక్టుకు ఎంపికైంది. ప్రాజెక్టు దిగ్విజయంగా నిర్వహించిన విద్యార్థులు గుత్తా విజయకుమార్, రొంగల వెంకట సూర్యవివేక్, దండా చంద్ర ముఖి, మార్తి ప్రియాంకలను హైదరాబాద్‌లో టీసీఎస్ ఉపాధ్యక్షుడు వి.రాజన్న చేతులమీదుగా బంగారు పతకం, నగదుతో సత్కరించి ధ్రువీకరణ పత్రాలు అంద చేశారు. వీరితోపాటు పెట్రోలియం ఇంజనీరింగ్‌లో అత్యుత్తమ ప్రతిభ కనబరచిన వి.నాగకల్యాణిని ఉత్తమ విద్యార్థినిగా ఎంపికచేసి అవార్డు అందచేశారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీతలను వర్శిటీ ఉపకులపతి సీఎస్ఎస్ కుమార్, యూసిఈకె ప్రిన్సిపాల్ ప్రసాదరాజు తదితరులు అభినందించారు.



టీసీఎస్‌తో ఒప్పందపత్రాలు మార్చుకుంటున్న దృశ్యం